News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :205 | ఖమ్మం | మంగళవారం , సెప్టెంబర్ 10, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణలో అభివృద్ధి పనులకు సహకరించాలి



- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ
- చర్లపల్లి రైల్వే టెర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకరించాలన్న కేంద్రమంత్రి
- రేతిఫైల్, ఆల్ఫా హొటల్ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్ల విషయమై చొరవ చూపాలన్న కిషన్ రెడ్డి

వివరాలు 2లో..

## జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

- ఎల్లుండి తీర్పును వెలువరించనున్న ఏపీ హైకోర్టు
- జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న జగన్
- ఇరువైపుల సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు

వివరాలు 2లో..





# నేతన్నకు రుణమాఫీ

## స్వయం సంఘాల సభ్యులకు ఏటా రెండేసి చేనేత చీరలు

- బతుకమ్మ చీరల స్థానంలో ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉచిత చీరల పథకం
- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- మంత్రి తుమ్మలతో కలిసి ఐఐహెచ్‌టీ ప్రారంభం
- సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు రూ.30 కోట్ల రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బతుకమ్మ చీరల స్థానంలో 63 లక్షల మంది స్వయం సహాయక బృందాల(ఎస్‌హెచ్‌జీ) మహిళలకు ఏటా రెండు చొప్పున చేనేత చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తామని.. వీటి ఆర్డర్‌ను చేనేత సంఘాలకే ఇస్తామని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని లలితకళా తోరణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడుతున్నట్లు సీఎం వెల్లడించారు. చేనేత సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

**రాజకీయాలకు అతీతంగా ఆదుకుంటున్నాం**

"గత ప్రభుత్వ హయాంలో హంగూఆర్భాటాలు, సినీ తారల తళుకుబెళుకులు తప్ప.. నేతన్నల రాత మారలేదు. వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదు. ఆత్మహత్యలు ఆగలేదు. పవర్‌లూమ్ రంగానికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో గత ప్రభుత్వం నాణ్యత లేని బతుకమ్మ చీరలు పంపిణీ చేసింది. బకాయిలను

వివరాలు 2లో..

## ముంపు సమస్య పరిష్కారానికి అధ్యయనం



- ఏలేరు ఆధునికీకరణ పూర్తిచేయాలన్నది నా కోరిక
- జగనన్న కాలనీల్లో అక్రమాల లెక్క తేలుస్తాం
- ఏలేరు వరద ప్రాంతాల పర్యటనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

'రాష్ట్రంలో ముంపు సమస్య దశాబ్దాలుగా వేధిస్తోంది.. వ్యవసాయ భూమి వినియోగంలోకి వచ్చేకొద్దీ, నీటి వనరుల ఆక్రమణలు పెరిగేకొద్దీ నష్టం జరుగుతోంది.. ఎక్కడెక్కడ ఈ పరిస్థితి ఉందో తేల్చేందుకు ఓ కమిటీ వేయాలని ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## భారత్‌లో తొలి మంకీపాక్స్ కేసు.. కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన




- నిర్ధారించిన కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వశాఖ
- హెల్త్ ఎమర్జెన్సీ అవసరంలేదని ప్రకటించిన కేంద్ర హోం మంత్రిత్వశాఖ
- ఆదివారం అనుమానిత కేసుగా నమోదైన వ్యక్తికి వ్యాధి నిర్ధారణ
- ఇటీవలే ఓ ఆఫ్రికా దేశానికి ప్రయాణించిన యువకుడు

వివరాలు 2లో..

## భారీ వర్షాలతో.. ఉత్తరాంధ్ర అతలాకుతలం



- వేలాది ఎకరాల్లో నీట మునిగిన పంటలు
- రహదారులు దెబ్బతిని పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- అల్లూరి జిల్లాలో కొండ చరియలు విరిగిపడి ఒకరి మృతి
- జలాశయాలకు పోటెత్తుతున్న వరద ప్రవాహం

భారీ వర్షాలకు ఉత్తరాంధ్ర జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారడంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం కొంత తగ్గుముఖం పట్టినా.. 7, 8 తేదీల్లో

వివరాలు 2లో..

## వరదలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ రూ.16,500

- మృతుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రూ.5 లక్షలు
- ముంపునకు గురైన ప్రతి ఎకరాకూ రూ.10 వేలు
- డాక్యుమెంట్ల దరఖాస్తుల స్వీకరణకు ఠాణాల్లో కౌంటర్లు
- ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి పొంగులేటి
- చివరి బాధితుడికీ సాయం అందిస్తామని వెల్లడి



భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చివరి బాధితుడి వరకూ సాయం అందిస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర-సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. వర్షాలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.16,500 చొప్పున సాయం అందిస్తామన్నారు. భారీ వర్షాలు, వరదలపై సోమవారం సచివాలయంలో

వివరాలు 2లో..

## చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి ఏడాది... ఆరోజు ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారు

- ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు నేడు చంద్రబాబు కష్టపడుతున్నారన్న మంత్రి
- వైసీపీ చేసిన పనికి ఇప్పుడు విజయవాడ మునిగిపోయిందని ఆగ్రహం
- కేంద్రమంత్రులను పిలిపించుకొని వరద పరిస్థితులను వివరించారని వెల్లడి




వివరాలు 2లో..

## 'ఐటీసర్వ్' సదస్సుకు ముఖ్యఅతిథిగా చంద్రబాబుకు ఆహ్వానం

- అక్టోబరు 29, 30ల్లో లాస్‌వెగాస్‌లో సదస్సు
- ప్రత్యేక అతిథిగా ఐటీ మంత్రి లోకేశ్‌కు ఆహ్వానం
- వరద బాధితుల సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం

అమెరికాకు చెందిన ఐటీ కంపెనీల కన్సార్షియం 'ఐటీ సర్వ్ అలయెన్స్' తమ వార్షిక సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును

వివరాలు 2లో..



## తెలంగాణ పట్ల కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరిస్తోంది




- మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు కేంద్ర నిధుల్లో అన్యాయం జరుగుతోందన్న హరీశ్ రావు
- కొన్ని రాష్ట్రాలకు నిధులు తక్కువగా ఇస్తామని చెప్పడం సరికాదని వ్యాఖ్య
- పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగ్గా లేవన్న మాజీ మంత్రి

వివరాలు 2లో..

## హైడ్రా పేరుతో హామీల నుంచి దృష్టి మళ్లిస్తున్నారు

- కూల్చివేతలు... హైడ్రాపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు
- వ్యాపారుల దుకాణాలు, పేదల ఇళ్లు కూల్చుతున్నారని ఆగ్రహం
- అనుమతులు ఇచ్చిన వారిని ఏమీ చేయడం లేదని మండిపాటు

వివరాలు 2లో..



## రాహుల్ గాంధీ వైఖరి చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్న కేటీఆర్
- పార్టీ ఫిరాయింపులు జరిగిన అన్ని చోట్ల ఉప ఎన్నికలు వస్తాయని వ్యాఖ్య
- దానం, కడియం, తెల్లం పదవులు ఊడటం ఖాయమన్న కేటీఆర్

వివరాలు 2లో..



# నేతన్నకు రుణమాఫీ

- మొదటి పేజి తరువాయి

చెల్లించకుండా ఆలస్యం చేసింది. కానీ, మేం ఆ చీరల బకాయిలు చెల్లించి.. రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నాం. ఆ పథకం వద్దని అధికారులకు స్పష్టం చేశా. రాష్ట్రంలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. ఏడాదికి ఒక్కో సభ్యురాలికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంచి డిజైన్, క్వాలిటీతో ముందుకు రావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. ఏడాదికి దాదాపు కోటి 30 లక్షల చీరల ఆర్డర్లను నేతన్నలకు ఇవ్వనున్నాం. కొడంగల్ నియోజకవర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. వారివల్లే నేను ఎమ్మెల్యేగా గెలిచి సీఎంను అయ్యా.

అధునాతన పరిశోధనకు అవకాశం..

తెలంగాణలో ఐఐహెచ్‌టీ ఏర్పాటుకు పదేళ్లలో కేంద్రం చర్యలు చేపట్టలేదు. రాష్ట్ర విద్యార్థులు ఐఐహెచ్‌టీలో చేరాలంటే ఏపీ, ఒడిశాకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ అంశం మా దృష్టికి వచ్చిన వెంటనే.. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇన్‌స్టిట్యూట్ ఉండి తీరాలని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణ విజ్ఞప్తికి కేంద్రం స్పందించి ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు విశ్వవిద్యాలయంలో తాత్కాలికంగా ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తున్నాం. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తాం. టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సుల్లో భాగంగా ఏటా 60 మందికి ఆవిష్కరణల ప్రోత్సాహానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాం. అధునాతన పరిశోధనకు అవకాశాలు కల్పిస్తాం" అని సీఎం వెల్లడించారు.

**రైతన్నలు, నేతన్నలకు ప్రాధాన్యం**

తెలంగాణలో రైతన్నలు, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నేతన్నలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్ని పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. "చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి కావాలి. అందుకు చర్యలు తీసుకుంటాం. నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం" అని తుమ్మల చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. 'నేతన్నకు చేయూత' పథకానికి సంబంధించి రూ.290 కోట్ల బకాయిల చెక్కును చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌కు అందజేశారు. చేనేత పొదుపు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి బీమా చెక్కులు అందించారు. ఐఐటీహెచ్ విద్యార్థులకు నెలకు రూ.2,500 చొప్పున స్కాలర్‌షిప్‌లను సీఎం అందజేశారు. సీఎస్ శాంతికుమారి, ఎమ్మెల్యే మాజిద్‌హుస్సేన్, మేయర్లు విజయలక్ష్మి, సుధారాణి, ఎండీసీ ఛైర్మన్ అనిల్, ఆప్కో మాజీ ఛైర్మన్ మండల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో.. ఉత్తరాంధ్ర అతలాకుతలం

- మొదటి పేజి తరువాయి

కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. వరద నీటి ఉద్ధృతికి పలుచోట్ల రహదారులు తెగిపోయాయి. కల్వర్టులు కొట్టుకుపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జలాశయాలకు వరద నీరు పోటెత్తటంతో నీటిమట్టాలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల పరిధిలో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. జి.కె.వీధి మండలం చట్రాయిపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కొండ చరియలు విరిగిపడటంతో కొన్ని ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ ప్రమాదంలో కొర్ర కుమారి (20) అనే యువతి ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు ఉత్తరాంధ్రలో అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరంలో 14 సెం.మీ. వర్షం కురిసింది. చింతపల్లి 13.7 సెం.మీ., గంగవరం 12.6, ముంచంగిపుట్టు 12.1, విజయనగరం జిల్లా గోవిందపురం 13.9, పెదనందిపల్లి 12.3, అనకాపల్లి జిల్లా కృష్ణదేవిపేట 13.1, శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరంలో 11.5. సెం.మీ. వర్షపాతం నమోదైంది.

ఆంధ్ర–ఒడిశా సరిహద్దుల్లో కుండపోత వర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని పిల్లిగడ్డ అంతర్రాష్ట్ర వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇక్కడ కొత్త వంతెన నిర్మాణం సమయంలో ఐదుగురు కూలీలు వరద ఉద్ధృతిలో చిక్కుకుపోగా స్థానికులు రక్షించారు. సీలేరు–దుప్పిలవాడ మధ్యలో అంతర్రాష్ట్ర రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. 16 కి.మీ. రహదారిలో 12 చోట్ల రోడ్లు దెబ్బతినడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధాన మార్గంలో మడిగుంట, చింతలూరు, చింతపల్లి సమీపంలోని అంతర్ల, పెంటపాడు వద్ద భారీ వంతెనల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో తాత్కాలికంగా అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేశారు. మడిగుంట, పెంటపాడు వద్ద నిర్మించిన వంతెనలు కొట్టుకుపోయాయి. గూడెంకొత్తవీధి మండలం చామగెడ్డ వద్ద వంతెన నేలమట్టమైంది. గూడెంకొత్తవీధి నుంచి సీలేరు మార్గంలో మూడు చోట్ల వంతెనలు దెబ్బతిన్నాయి. ప్రధాన రహదారిపై పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. సీలేరునుంచి గూడెంకొత్తవీధికి రాకపోకలు స్తంభించాయి. అనకాపల్లి జిల్లా ఖండివరం–మాడుగుల రోడ్డులో కల్వర్టు కొట్టుకుపోయి.. రోడ్డుకు భారీ గండి పడింది. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం లైదాం వద్ద రెల్లిగడ్డ పొంగి విజయనగరం జిల్లా సంతకవిటి మండలం నుంచి 30 గ్రామాలకు, పొందూరు–శ్రీకాకుళం మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరద తీవ్రతకు విజయనగరంలో పారాది వంతెన మళ్లింపు మార్గం కొట్టుకుపోయింది. బొబ్బిలి–పార్వతీపురం మార్గంలో పారాది వంతెన దిగువ నిర్మించిన కాజ్‌వే కొట్టుకుపోవడంతో సుమారు రూ.కోటి నష్టం వాటిల్లింది.

అనకాపల్లి జిల్లా తాండవ జలాశయం ప్రమాదకరస్థాయికి చేరింది. అమ్మపేట, కొత్తమల్లంపేట గ్రామాలను వరద నీరు చుట్టుముట్టింది.

కోనాం జలాశయంలోకి భారీగా వరద నీరు చేరింది. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలోని తాటిపూడి జలాశయం నుంచి 350 క్యూసెక్కులు కిందకు వదలటంతో భీమిలి వద్ద లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మడ్డువలస జలాశయం 8 గేట్ల ద్వారా 17 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఒడిశాలో కురుస్తున్న వర్షాలతో శ్రీకాకుళంలోని వంశధార, నాగావళి, బాహుదా నదుల్లో భారీగా వరద చేరుతోంది. విశాఖలోని మేఘాద్రి జలాశయం నీటిమట్టం పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# వరదలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ రూ.16,500

- మొదటి పేజి తరువాయి

ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్‌తోపాటు మున్సిపల్, వ్యవసాయ, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, నీటిపారుదల శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "వర్షాలు, వరదలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అన్ని జిల్లాలను ప్రభావిత జిల్లాలుగా ప్రకటించాం. నష్టాన్ని సంబంధిత శాఖలు పక్కాగా అంచనా వేయాలి. ఒక్కో శాఖ పరిధిలో ఎంత నష్టం జరిగింది. ఎన్ని నిధులు కావాలి అనేదానిపై పూర్తి స్థాయిలో నివేదిక రూపొందించాలి. కేంద్రానికి పంపాల్సిన నివేదికలో పొందుపర్చాల్సిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించాలి. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు యుద్ధప్రాతిపదికన సాయం అందించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 33 మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేయాలి. పాక్షికంగా, పూర్తిగా కూలిపోయిన ఇళ్లను గుర్తించి బాధితులకు ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించాం.

నేరుగా బాధితుల ఖాతాల్లో జమ..

వర్షాలతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.16,500 చొప్పున అందిస్తాం. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సాయాన్ని బాధితుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తాం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించినప్పుడు ప్రతి కుటుంబానికి రూ.10 వేల సాయం అందిస్తామని ప్రకటించారు. అయితే, జరిగిన నష్టాన్ని చూసి మానవతా దృక్పథంతో ఆ సాయాన్ని రూ.16,500కి పెంచాం. వెంటనే ఈ సాయం అందేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా ప్రకారం లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ముంపునకు గురైన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందేలా చర్యలు తీసుకుంటాం.

# భారత్‌లో తొలి మంకీపాక్స్ కేసు.. కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

భారత్‌లో తొలి మంకీపాక్స్ (ఎంపాక్స్) కేసు నిర్ధారణ అయింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ సోమవారం ధ్రువీకరించింది. ఇటీవల ఓ ఆఫ్రికా దేశం నుంచి వచ్చిన వ్యక్తికి మంకీపాక్స్ సోకిందని వెల్లడించింది. ఆదివారం అనుమానిత కేసుగా భావించిన వ్యక్తికి వ్యాధి నిర్ధారణ అయిందని, నమూనాలను సేకరించి పరీక్షించినట్టు వివరించింది. ప్రయాణ సమయంలో సోకిన కేసుగా నిర్ధారించినట్టు పేర్కొంది. నమూనాలు సేకరించి ప్రయోగశాలలో పరీక్షించగా రోగిలో పశ్చిమ ఆఫ్రికా క్లాడ్–2 ఎంపాక్స్ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఆరోగ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ ఎంపాక్స్ కేసు నిర్ధారణపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. బాధితుడు ఒక యువకుడు అని, ఎంపాక్స్ వ్యాప్తిని ఎదుర్కొంటున్న ఒక దేశానికి ఇటీవల ప్రయాణించాడని పేర్కొంది. మూడంచెల సంరక్షణ సదుపాయాలు ఉన్న ఐసోలేషన్‌లో ఉన్నాడని తెలిపింది. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని, బహుళ అనారోగ్య సమస్యలు ఏమీ ఉత్పన్నం కాలేదని వివరించింది. కాగా రోగి పేరును కేంద్రం వెల్లడించలేదు. దేశంలో గతంలో నమోదైన మంకీపాక్స్ కేసుల మాదిరిగా ఇది కూడా ఐసోలేటెడ్ కేసు అని, హెల్త్ ఎమర్జెన్సీ అవసరం లేదని తెలిపింది. జులై 2022 నుంచి దేశంలో 30 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయని, ఇది కూడా వాటి మాదిరేనని స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఈ కేసు పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీలో భాగం కాదని తెలిపింది.

# 'ఐటీసర్వ్' సదస్సుకు ముఖ్యఅతిథిగా చంద్రబాబుకు ఆహ్వానం

- మొదటి పేజి తరువాయి

ఆహ్వానించింది. సదస్సుకు ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వాన పత్రం అందించింది. 'సినర్జీ' పేరుతో నిర్వహించే ఈ సదస్సు అక్టోబరు 29, 30 తేదీల్లో లాస్‌వెగాస్‌లోని సీజర్ ప్యాలెస్‌లో జరగనుంది. ఐటీసర్వ్ అలయెన్స్ గవర్నింగ్‌బాడీ ఛైర్మన్ అమరేశ్వరరావు వరద, సభ్యుడు వినోద్‌బాబు ఉప్పు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు సురేష్ మానుకొండ సోమవారం చంద్రబాబు, లోకేశ్‌లను కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సదస్సుకు తాను హాజరవుతానని మంత్రి లోకేశ్.. ప్రతినిధులకు హామీనిచ్చారు. ఐటీసర్వ్ అలయెన్స్ వార్షిక సదస్సులో 2,500కు పైగా ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలు, ప్రయోగాలు, ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ వంటి కొత్త టెక్నాలజీలకు సంబంధించిన అంశాలపై లోతైన చర్చలు జరుగుతాయని సంస్థ ప్రతినిధులు వారికి వివరించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. ఐటీసర్వ్ అలయెన్స్ సుమారు 2,500 చిన్న, మధ్యతరహా ఐటీ స్టాఫింగ్, సర్వీసెస్ కంపెనీలతో ఏర్పాటైన కన్సార్షియం. ఈ కన్సార్షియంలోని కంపెనీల మొత్తం వార్షిక ఆదాయం 1,000 కోట్ల అమెరికా డాలర్లు. ఈ సంస్థకు అమెరికాలోని 21 రాష్ట్రాల్లో చాప్టర్లు ఉన్నాయి. అమెరికాతోపాటు, భారత్‌లోనూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. భారత్‌లో ఐటీసర్వ్ అలయెన్స్‌కు అనుబంధంగా ఉన్న కంపెనీలు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు, నోయిడా వంటి నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఐటీసర్వ్ నేషనల్ ప్రెసిడెంట్ జగదీష్ మొసాలి, ప్రతినిధులు రఘు చిట్టిమళ్ల, సురేష్ పొట్లూరి ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు. ఇన్నోవేషన్, పురోగతికి మార్గదర్శి మీరు..

# ముంపు సమస్య పరిష్కారానికి అధ్యయనం

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబుని కోరాను. క్షేత్రస్థాయి అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వమని సీఎం అధికారులను ఆదేశించారు" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో ఏలేరు వరద ప్రభావంతో ముంపు బారినపడిన ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. పడవలో వెళ్లి జగనన్న కాలనీలోని బాధితులను పరామర్శించారు.

చెప్పుల్లేకుండా బురదలో నడుస్తూ ప్రజల సమస్యలు విని, పరిష్కారానికి భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏలేరు జలాశయం వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌తో మాట్లాడుతున్నానని, ముంపు ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని సూచించినట్లు తెలిపారు. ఏలేరు ఆధునికీకరణ, సుద్దగడ్డ వాగు సమస్యకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే పూర్తిస్థాయి పరిష్కారం చూపాలన్నది తన కోరిక అని వెల్లడించారు.

**వైకాపా అవినీతిపై**

గత వైకాపా ప్రభుత్వంలో పట్టాల పేరుతో దోపిడీ జరిగిందని.. మడ అడవుల ధ్వంసం, ఆవ భూముల్లో అతిక్రమణలు ఇలా అన్నింటిపైనా విచారణ చేయాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. గొల్లప్రోలు జగనన్న కాలనీలో 30 ఎకరాల లోతట్టు స్థలాన్ని కొన్నారని గుర్తుచేశారు. ఎకరా మార్కెట్ ధర రూ. 30 లక్షలుంటే రూ. 60 లక్షలు చెల్లించి కొన్నారని.. 2 వేల పైచిలుకు లబ్ధిదారులకు స్థలాలు ఇస్తే 10 శాతం మందే నివాసం ఉన్నారని వివరించారు. నాలుగు అడుగుల లోతున్న ఈ భూమిలో కాలనీ నిర్మించడం వైకాపా ప్రభుత్వం చేసిన తప్పు అని పేర్కొన్నారు.

# తెలంగాణలో అభివృద్ధి పనులకు సహకరించాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. కేంద్రం చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సహకరించాలని అందులో కోరారు. తెలంగాణలో రైల్వేలు, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం చేపడుతున్న చర్యలకు సహకారం ఉండాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, చర్లపల్లి రైల్వే టెర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించి పదేళ్లుగా ఆ దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందని పేర్కొన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్‌తో పాటు లైన్ల ఎలెక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లలోని రద్దీని దృష్టిలో పెట్టుకొని చర్లపల్లిలో రూ.415 కోట్లతో రైల్వే టెర్మినల్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణం పూర్తైతే పాసింజర్, గూడ్స్ రైళ్ల రాకపోకలకు చర్లపల్లి రైల్వే టెర్మినల్

కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.715 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది నాటికి అత్యాధునిక వసతులతో దీన్ని ప్రజలకు అంకితం చేయనున్నామన్నారు. రేతిఫైల్, ఆల్ఫా హోటల్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉండి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ విషయమై చొరవ చూపాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి ఏడాది... ఆరోజు ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారు

వైసీపీ పాలనలో చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆ రోజు ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారని, ఈరోజు భారీ వరదల కారణంగా ప్రజలు కన్నీళ్లు పెట్టుకోకూడదని సీఎం నిత్యం కష్టపడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి సరిగ్గా ఏడాది అవుతోందన్నారు. నాడు ప్రతిపక్ష హోదాలో, నేడు సీఎంగా ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు చంద్రబాబు తాపత్రయపడుతున్నారన్నారు. బుడమేరు కట్ట మీద మట్టిని దోచుకెళ్లారని, వైసీపీ చేసిన పనికి ఇప్పుడు విజయవాడ మునిగిపోయిందని ఆరోపించారు. భారీ వరదల సమయంలో పడవలు తీసుకువచ్చి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీసే ప్రయత్నం చేశారన్నారు. తొమ్మిది రోజులుగా చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉండి కేంద్రమంత్రులను పిలిపించుకొని వరద పరిస్థితులను వారికి వివరించినట్లు చెప్పారు. ఆ రోజు చంద్రబాబును అరెస్ట్ చేయడం హెడ్ లైన్ అయిందేమో... కానీ ప్రజలు మాత్రం వైసీపీకి అధికారం లేకుండా చేశారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. నాడు చంద్రబాబును తప్పుడు కేసులో అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కేవలం అమరావతి మీదే కాదు... విజయవాడ మీద కూడా పగబట్టారన్నారు. రుషికొండపై సమీక్ష చేసిన జగన్ బుడమేరుపై కూడా సమీక్ష చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. చంద్రబాబును చూసి జగన్ నేర్చుకోవాలని హితవు పలికారు.

# జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ అంశంలో ఎల్లుండి తీర్పును వెలువరించనుంది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్ట్ కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏడాదికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘ వాదనలు విన్నది. అనంతరం తీర్పును వాయిదా వేసింది.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరిస్తోంది

తెలంగాణ పట్ల కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. 16వ ఆర్థిక సంఘం సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు కేంద్రం నిధుల్లో అన్యాయం జరుగుతోందన్నారు. కొన్ని రాష్ట్రాలకు నిధులు తక్కువగా ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. బాగా ఉన్న రాష్ట్రాలు మరింత బాగా పని చేసేలా ప్రోత్సహించాలన్నారు.

కానీ గొంతు నొక్కవద్దని ఆర్థిక సంఘాన్ని కోరినట్లు చెప్పారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగ్గా లేవన్నారు. ఆర్థిక సంఘానికి పలు ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించినట్లు తెలిపారు. ప్రస్తుత విధానం ప్రకారం బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ఉందన్నారు. దీంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. పన్నుల వాటా కేటాయింపులలో కేంద్రం విధానాలు... పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోందన్నారు. తెలంగాణలో వంటి రాష్ట్రాలకు ఎత్తిపోతలు మాత్రమే సాధ్యమని... అలాంటి వాటికి నిధులు కేటాయించాలని కోరారు. ఇంటింటికి నీరు ఇవ్వడానికి కేంద్రం

హర్ ఘర్ జల్ పథకాన్ని తీసుకువచ్చిందని, కానీ తెలంగాణ దీనిని మిషన్ భగీరథ రూపంలో అంతకుముందే అమలు చేసిందన్నారు. మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా ఇవ్వలేదని మండిపడ్డారు. పదిహేనో ఆర్థిక సంఘం చేసిన సూచనల్లో ఒక్కదానినీ కేంద్రం పాటించలేదని ఆరోపించారు.

# హైడ్రా పేరుతో హామీల నుంచి దృష్టి మళ్లిస్తున్నారు

హైడ్రాపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొన్నటి వరకు హైడ్రాను సమర్థించేవారు కూడా ఇప్పుడు వ్యతిరేకించే పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పొట్టకూటి కోసం షాపులను అద్దెకు తీసుకొని వ్యాపారం చేసుకుంటుంటే... హైడ్రా హఠాత్తుగా వచ్చి నిర్మాణాలను కూల్చి వేస్తోందని ఆరోపించారు. ముందు నోటీసులు ఇస్తే వారే ఖాళీ చేసుకొని వెళ్లిపోయే అవకాశం ఉంటుందన్నారు. కానీ హఠాత్తుగా వెళ్లి కూల్చడమేమిటని మండిపడ్డారు. కరీంనగర్ క్లాక్ టవర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అన్ని అనుమతులు తీసుకున్నాకే పేదలు ఇళ్లు నిర్మించుకున్నారని, అలాంటి వారి నిర్మాణాలను కూల్చడమేమిటని మండిపడ్డారు. అనుమతులు ఇచ్చిన వారిని ఏమీ చేయడం లేదని... పెద్దల నిర్మాణాలను ముట్టుకోవడం లేదన్నారు. ఒక్క పెద్దవాడి నిర్మాణం కూల్చి సినిమా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మొత్తానికి హైడ్రా పేరు చెప్పి రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారెంటీల నుంచి ప్రభుత్వం దృష్టి మళ్లించిందని ఆరోపించారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందన్నారు. కొన్ని రోజులుగా హైడ్రా తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మొదట హైడ్రాను సమర్థించానని గుర్తు చేశారు. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌస్ లను కూలిస్తే సమర్థించామని, కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే వారి షాపులను, పేదల ఇళ్లను కూలిస్తే ఊరుకునేది లేదన్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు ఎందుకు కూలుస్తున్నారు? అని ప్రశ్నించారు.

# రాహుల్ గాంధీ వైఖరి చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని చెప్పారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుల పదవులు ఊడటం ఖాయమని అన్నారు. పార్టీ ఫిరాయింపులు జరిగిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని... ముందు నుంచి కూడా తాము ఇదే విషయాన్ని చెపుతున్నామని అన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

అన్ని కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని అన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉందని విమర్శించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వైఖరి చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు.

## మేడారం, తాడువాయి అడవి విధ్వంసం గూర్చి జనవిజ్ఞాన వేదిక శాస్త్రీయ అధ్యయనం. సబ్ కమిటీ బృందం.





**సి.కె న్యూస్ సెప్టెంబర్ 9 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** పురుషోత్తం ధర్మ ప్రకాష్ శ్రీనివాస్ ,నాగేశ్వరరావు, సాజిద్ ల జన విజ్ఞాన వేదిక పర్యావరణ సబ్ కమిటీ బృందం శాస్త్రీయ నిర్ధారణ కోసం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేశారు . వివరాల్లోకి వెళితే , మేడారం దారి గుండా కొండేటి వాగు నుండి కొండపర్తి గ్రామం వరకు ఆగస్టు 31వ తేదీన ఐదు నుండి ఏడు గంటల మధ్యలో దట్టమైన మేఘాలతో, ఉధృతమైన గాలులతో గంటకు 90 నుండి 100 కిలోమీటర్ల వేగంతో వీచిన సమాంతర ఉధృత గాలుల వల్ల సుమారు 100 నుండి 150 హెక్టార్లలో 60 వేలకు పైగా వృక్షాలు నేలకొరిగాయి .తక్కువ లోతులో విస్తరించిన దట్టమైన అడవిలో , వందల సంవత్సరాల వయసు గల మహావృక్షాలు విస్తరించిన వాటి కొమ్మల వల్ల ఉధృత గాలి, వాన నీటి బరువుకు ఊగి కూకటి వేళ్లతో సహా నేలకొరిగాయి. సన్నగా ఉన్న చెట్లు సగానికి విరిగి తెగిపడ్డాయి .100 సెంటీమీటర్ల చుట్టుకొలత గల పెద్ద వృక్షాలు మాత్రం బరువు ఎక్కువై నేలకొరగాయనిది శాస్త్రీయ అంచనా .ఈ ప్రాంతమంతా ఇసుక నేలలు కావడం అలాగే నాలుగు అడుగుల క్రింద రాతి గుండ్లు ఉండడం వల్ల వేరు వ్యవస్థ సమాంతరంగా వ్యాపించింది . అంకుశం గా ఉండాల్సిన తల్లి వేరు వ్యవస్థ కొద్ది దూరం వరకే పెరగడం మరో కారణం.ముఖ్య విషయమేమంటే ఈ ఉపద్రవం జరిగిన ప్రాంతం చుట్టూ ఉన్న కామారం ,మేడారం, ఊరటం , కొండపర్తి గ్రామాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదంటే దానికి కారణం అడవి తనకు తానుగా ధ్వంసం ఐ ఆ గ్రామాలను కాపాడింది అని చెప్పవచ్చు.ఈ ప్రాంతంలో కేంద్ర వాతావరణ శాఖ తమ పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పి ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలను ముందే శాస్త్రీయంగా అంచనా వేసి తగు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వ అటవీ శాఖ పడిపోయిన చెట్లను లెక్కిస్తూ సత్వర సంరక్షణ చర్యలు చేపట్టాలని జనవిజ్ఞాన వేదిక బృందం అభిప్రాయపడింది

## రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ ముందొచ్చిన మండల కాంగ్రెస్ నాయకులు

- వరద బాధితులకు అన్నం, నీళ్లు దానం చేసి మానవత్వం చాటుకున్న మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్



**సీకె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రవహంతో ఉప్పొంగడం వలన మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకపోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, నీళ్ల దానం చేసి కొంతమంది ప్రజలను ఆదుకున్నారు, రాకాసి తండా ప్రజలకు సోమవారం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో మూడు వందల మందికి అన్నం తయారుచేసి ,నీళ్ల ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్లోకి వెళ్లి పంచి పెట్టడం జరిగినది మరియు తండా ప్రజల కొరకు రోజు వచ్చి తన వంతుగా అండగా నిలిచారు అందుకు స్పందించిన రాకాసితండా ప్రాంత ప్రజలు ఉన్నం రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపినారు ఈ రోజు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి అనూష మండల కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పాపా నాయక్ ఆశీర్వాదం రమణ షకీల్ నాగుల్ మీరా మోహన్ మధార్ తదితరులు పాల్గొన్నారు

## గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచ లో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఈనెల 11 వ తేదీ (బుధవారం )సాయంత్రం 5 గంటల వరకు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. పీహెచ్ డీ /నెట్/ సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 12 వ తేదీన (గురువారం) కళాశాలలో ఉదయం 10 గంటల నుండి జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలియజేశారు. సబ్జెక్టుల వారీగా పోస్టులు ఖాళీలు ఇలా ఉన్నాయి. ఇంగ్లీష్ -01, తెలుగు -01, హిందీ-01, హిస్టరీ-01, ఎకనామిక్స్ 01, ఫిజిక్స్ -01, కెమిస్ట్రీ 01, జువాలజీ-01, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్-01, కామర్స్-02. మొత్తం 11 పోస్టులు ఉన్నాయి.

# సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనం కాళోజీ: మంత్రి జూపల్లి కృష్ణారావు

- రవీంద్రభారతీలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**సీకే న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్:**పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు తెలంగాణ సాహిత్యానికి సాహితీ సమరానికి నిలువెత్తు నిదర్శనమని, తెలంగాణ యాస కు, భాష కు జీవం పోసి ప్రజా ఉద్యమాల కు ఊపిరిలూదిన మహనీయుడు కాళోజీ నారాయణ రావు అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ నారాయణరావు 108వ జయంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ - మానవతా విలువలు అనే అంశంపై సోమవారం రవీంద్రభారతి లో నిర్వహించిన కవి సమ్మేళన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కాళోజి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడి గా, సామాజిక ఉద్యమకారుని గా, కవిగా తెలంగాణ సమాజానికి కాళోజీ చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. అన్యాయం ఎక్కడ జరిగినా కాళోజీ గళమెత్తేవారని, అసమానతలు, దోపిడీ, నిరాదరణకు గురవుతున్న వారిలో ఆయన కలం చైతన్యాన్ని నింపిందని గుర్తు చేశారు. ముఖ్యంగా స్థానిక భాష కు ప్రాధాన్యతనిచ్చి ఎవరి వాడుక భాషను వారు రాయాలని, ఇతరుల భాషను అనుకరించే బానిస భావన పోవాలని, ఆయన తపించిన తీరుతో ప్రతి ఒక్కరిలో ఆత్మగౌరవం వెల్లువికుతుందని అన్నారు. కాళోజీ కవితా సంకలనం 'నా గొడవ'లో ఆయన వ్రాసిన అనేక పద్యాలను ఆయన ఉటంకిస్తూ ఆయన కవితా శక్తిని, బావుకతను, పోరాట ప్రతిభను, తెలంగాణ తపనను ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గుర్తుచేసుకున్నారు. తెలంగాణ భాషకు, యాసకు, సాహిత్యానికి చేసిన కృషికి గుర్తుగా కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని వివరించారు. అంతటి మహనీయుడు తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికి గర్వకారణమని కొనియాడారు. ప్రజల గొంతుకగా జీవితాంతం బతికిన కాళోజీ చిరస్మరణీయులని. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాళోజిలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని, ధైర్యాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నమోజు బాలాచారి, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా,మామిడి హరికృష్ణ, ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ డా. నల్లగుంట్ల యాదగిరి రావు, నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవాదాసు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ ఇంటికి వరద సాయం...!





- బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది
- క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
- తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ :** పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఏకష్టం వచ్చినా ఆదుకుంటాం.



- వరద బాధితుల కష్టాలు తీరేవరకు వెన్నంటే ఉంటాం.
- ముంపు సమస్య శాశ్వతపరిష్కారం కోసం కార్యాచరణ.
- ఎమ్మెల్యే కూనంనేని సూచనమేరకు సాయం అందిస్తున్నాం.
- స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతలు సేవాదృకపడంతో స్పందించాలి.
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.
- ఉలవనూర్ కిన్నెరసాని ముంపుబాధితులకు సీపీఐ ఆధ్వర్యంలో వితరణ.
- రూ.2లక్షల విలువచేసే నిత్యావసరాలు పంపిణి చేసిన నేతలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,** పేదలకు ఏ కష్టం వచ్చినా సిపిఐ గా ఆదుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో 60 కుటుంబాలు వరద వంపుకు గురికాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు సూచనలతో రూ 2లక్షల విలువ చేసే నిత్యవసర వస్తువులు దుస్తులు సిపిఐ ఆధ్వర్యంలో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాలలో బాధితులకు సోమవారం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలు తీరేంత వరకు వెన్నంటే ఉంటామని ప్రజలకు భరోసా కల్పించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించారని అతి త్వరలో భద్రత పనులు మొదలవుతాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో వరదలు కారణంగా 60 కుటుంబాలు సర్వం కోల్పోయారని వారిని ఆదుకోవటానికి స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు సేవా దృక్పథంతో స్పందించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వి పద్మజ, నాయకులు ముత్యాల కిరణ్ కుమార్, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, వైస్ గిరి, ఉప్పుశెట్టి రాకేష్, బుక్య విజయ్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, సత్యనారయణ, అప్పారావు, ఖాసీం, పురుషోత్తం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ మావో జెడాంగ్ కు విప్లవ జోహార్లు

సిపిఐ ( ఎంఎల్) ఎన్ డి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,**
మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ మావో జెడాంగ్ 48వ వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కా..మావో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి విముక్తి మార్గాన్ని చూపించిన కమ్యూనిజం వెలుగులో చైనా దేశ స్థితిగతులు, పరిస్థితులను సరైన అంచనా వేస్తూ రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని విముక్తి మార్గం వైపు నడిపి చైనా దేశంలో కార్మిక, కర్షక రాజ్య స్థాపన చేసిన కామ్రేడ్ మావో ప్రపంచ దేశాల విప్లవాల స్ఫూర్తిదాయకమని నేడు మన దేశంలో జరుగుతున్న భూమి, భుక్తి, విముక్తి కొరకు ప్రతిఘటన పోరాటాలు కా.మావో ఆలోచన విధానం వెలుగులోనే సాగుతున్నాయని దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవకారుల పట్ల ఒకే దృష్టి కోణంతో, ఒకే విధానంతో ఉంటూ తీవ్ర నిర్బంధాన్ని పెంచుతూ ఇక్కడ ఉన్న సహజ సంపదను బహుళ జాతి కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెట్టలని చూస్తున్నారని వారికి పాద సేవకులుగా దేశ పాలకులు మారారని పెట్టు బడిదారుల వ్యవస్థ ని కూల్చి కార్మిక రాజ్యం తేవడమే కా..మావోకు ఘన నివాళి అని కా..మావో స్ఫూర్తితో సాగుతున్న ప్రతిఘటన పోరాటాలను అందుకు ఉధృతం చేయాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బాణోత్ రాంసింగ్, పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ఎ సాంబ, జిల్లా కోశాధికారి జె గణేష్, నాయకులు భూక్య శివ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఓ సీ లో బొగ్గుకు అంతరాయం

**5.10 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టి పనులకు అటంకం**

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్ .** గత 3 రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాకాల కారణంగా జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ గనులకు పెద్ద ఎత్తున వర్షపునీరు చేరడంతో బొగ్గు , ఓబీ పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో శని, ఆది, సోమ మూడు రోజులపాటు కురుస్తున్న వర్షాల ప్రభావంగా పై రెండు ఓసీల్లో 1 లక్షా 14 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడగా, పై ఓసీల్లో ఓవర్ బర్డెన్ 5.10 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీతకు తీవ్ర ఆటంకం కలిగింది. ఓ సీ లో నీరు చేరడం వల్ల దారులన్నీ బురదమయంకావడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.

ఓసీల్లోకి చేరిన నీటిని పైపుల సహాయంతో వెలికి తీయడానికి ప్రాజెక్టు అధికారులు నిమఘ్నమయ్యారు. సత్తుపల్లిలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం 316 మి.మీటర్ల వర్షపాతం నమోదైటన్లు అధికారుల లెక్కలను తెలుస్తుంది. వర్షాలు ఎడతెరపి లేకుండా కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అవసరం ఉంటే తప్ప అనవసరంగా ఇళ్లల్లో నుండి బయటకు రావద్దని అధికారులు సూచించారు.



# కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం.

● అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,**ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ యాసకు కాళోజీ నారాయణరావు చేసిన సేవలు కొనియాడారు. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ 'సామాన్యుడే నా దేవుడు' అని ప్రకటించిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా 1958 నుంచి 1960 వరకు పనిచేశారని, రెండేండ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా కొనసాగారని అన్నారు. కాళోజీ 'ఆంధ్ర సారస్వత పరిషత్' వ్యవస్థాపక సభ్యుడుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడుగాను పనిచేశారని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగానూ, 1957%-%-61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యుడిగానూ ఉన్నారని చెప్పారు.1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేసి ఓడిపోయారని గుర్తుకు చేశారు. ప్రజాపక్షంగా నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పరిపాలన అధికారి గన్యా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్య నారాయణ, డి సి ఓ సయ్యద్ హుర్షీద్, ఉప కోశాధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు....

## సెప్టెంబర్ 19న భద్రాచలంలో జరిగే ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయండి...

● ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డి సీతాలక్ష్మి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 09,**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు సెప్టెంబర్ 19 న భద్రాచలం పట్టణంలో జరగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు, భద్రాచలం పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. సంఘం పట్టణ ఆఫీస్ బేరర్స్ సమావేశం సున్నం గంగా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో డి. సీతాలక్ష్మి మాట్లాడుతూ ,ఈ నెల 19న జరగనున్న జిల్లా మహాసభల సందర్భంగా భద్రాచలం పట్టణంలో మహిళల తోటి ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ మహాసభలో మహిళలపై జరుగుతున్న దాడులు, మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు అమలుపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలులో ఉచిత ఆర్టీసీ బస్సు తప్ప మిగతా గ్యారెంటీలు అమల్లోకి రాలేదని అన్నారు.కావున, మిగతా ఐదు గ్యారెంటీలు పగడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. పట్టణం లో ప్రతి ఏరియాలో విషపు జ్వరాలతో ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఏరియాలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్ లీలావతి ,ఏ సక్కుబాయి, జి జీవన్ జ్యోతి ,జి రాధా ,యు జ్యోతి ,ఎం రమ, గౌతమి ఏ జే,ఎం సుబ్బలక్ష్మి ,జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయకుని శోభాయాత్ర....





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 09**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలో శ్రీ కృష్ణ జ్యూయెలర్స్ వారు ఏర్పాటు చేసిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మూడు రోజుల పూజ నిర్వహించిన అనంతరం వైభవంగా శోభాయాత్ర జరిపారు. ఎలాంటి డిజేలు లేకుండా సంప్రదాయ రీతిలో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బయలుదేరారు.గణపతి బొప్ప మోరియా అనుకుంటూ మెయిన్ రోడ్డు పై బాణా సంచాలు కాలుస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమం లో పూసలోజు కృష్ణ పటేల్ వంశీ రెడ్డి, బ్రమనాత్, శ్రీనాద్, నరేందర్, విప్లవ్,మదు,విక్రమ్,సతీష్,భాస్కర్,నాగరాజు,నరేష్,ల ాలు నాయక్,శివ,సంపత్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందే విధంగా చూడాలి.

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,** ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందే విధంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు కృషి చేయాల ని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు నూతనంగా మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, ట్రై కార్ ద్వారా సబ్సిడీ రుణాల కొరకు, పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతు బంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించు కోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులు బాటు కల్పించుట కొరకు, గురుకులం కళాశాల పాఠశాలల్లో సీట్ల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందటానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.

గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి ఎం జిసిసి దావీద్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మరియు ఇతర విభాగాల సిబ్బంది ముదిరాజ్, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర సాధన విజయానికి సోపానం.

– జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 09,**మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ డబ్ల్యూ పి ఎస్ మరియు జి ఏ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను పి.వి కాలనీ, భద్రాద్రి స్టేడియం నందు సోమవారం నుండి మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు ఏరియా లెవెల్ క్రీడా పోటీలు ప్రారంభించబడినవి.

ఈ కార్యక్రమానికి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ మరియు డబ్ల్యూ పి ఎస్ మరియు జి ఏ అధ్యక్షుడు దుర్గం రామచందర్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయి. అంతే కాదు క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపే క్రీడాకారులకు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిపెడుతాయి. ఆ స్థాయిలో పేరు తెచ్చుకోవాలంటే సరియైన శిక్షణ,నిరంతర సాధన ఎంతో అవసరం. పోటీలలో మనల్ని మనం ఎక్కువగా ఊహించుకోవడం, ఎదుటి జట్టును తక్కువగా అంచన వెయ్యటం కోరి అపజయాన్ని ఆహ్వానించడమే అవుతుంది. కాబట్టి క్రీడా మెళకువలు ఆకళింపు చేసుకొని సమయస్ఫూర్తితో ఆడితే తప్పక విజయం వరిస్తుందని ఉద్యోగ క్రీడా కారులందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు అనేక రీజినల్ కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడి మణుగూరు ఏరియాకు ఎంతో గుర్తింపు దక్కింది. మణుగూరు ఏరియా ఉద్యోగ క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ సింగరేణి స్థాయిలోనే కాకుండా కోల్ ఇండియా స్థాయిలో విజేతలుగా నిలిచి మణుగూరు ఏరియాకు మంచి పేరు




తేవాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సూచించారు.

అనంతరండబ్ల్యూ పి ఎస్ మరియు జి ఏ మరియు చీఫ్ కొ ఆర్డినేటర్ మరియు డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ మాట్లాడుతూ.. మన ఏరియాలో దాదాపు 500 మంది వరకు యువకులు సింగరేణి ఉద్యోగులుగా చేరారు కాబట్టి క్రీడాకారుల అవసరార్థం ఖర్చుకు వెనుకాడకుండా అనేక సౌకర్య ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని అందులో భాగంగా సిఈఆర్ క్లబ్ మరియు పి సి ఓ ఏ క్లబ్ నందు 2 సింతేటిక్ కోర్టు, ఓపెన్ జిమ్ మరియు కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డబ్ల్యూ పి ఎస్ మరియు జి ఏ ఉపాధక్ష్యులు డి శ్యామ్ సుందర్, డిజిఎం(పర్సనల్) మరియు డబ్ల్యూ పి ఎస్ మరియు జి ఏ చీఫ్ కొ ఆర్డినేటర్ ఎస్ రమేశ్ , గౌరవ కార్యదర్శ డివై.పిఎం పి.బి. అవినాష్ , ఏఐటి%ఁ%,యూసి నాయకులు మేకల ఈశ్వర్ , ఐఎన్టియూసి నాయకులు రామారావు , సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ సాయిల సురేశ్ , ఆర్గనైజింగ్ సెక్రెటరీ అస్సిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్ డి. జాన్ వెస్లీ , స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఎస్డిఎల్/ఎల్హెచ్డి ఆపరేటర్ ఆర్ శ్రీనివాస్ మరియు ఉద్యోగ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణాయాస-కాళోజీ భాష .

విశ్వశాంతి లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** విశ్వశాంతి విద్యాలయంలో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ

తెలంగాణ భాష , యాస ప్రాముఖ్యత , తెలంగాణా భాష కు కాళోజి నారాయణరావు ఇచ్చిన ప్రాధాన్యతను తెలియజేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం పొందటానికి "కాళోజి చేసిన కృషి ని తెలిపారు. పుట్టుక నీది.... చావు నీది...బతుకంతా దేశానిది" అంటూ కాళోజి తన జీవితం దేశానికే అన్న విషయాన్ని తెలియజేశారు. ఆ పాఠశాల తెలుగు పండితులు, ప్రముఖ కవి రామిశెట్టి రమణమూర్తి మాట్లాడుతూ " ఒక్క సిరా చుక్కలక్ష మెదడులకు మేత" అని అక్షరం యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని మనం తెలంగాణ అభివృద్ధిలోను, తెలంగాణ భాషాభివృద్ధిలోనూ భాగస్వాములం కావాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా కాళోజి గురించి వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు కాళోజీ నారాయణరావు గురించి , తెలంగాణ భాష యెడల యున్న అభిమానం గురించి వివరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి మార్ధవ సాయి , ద్వితీయ బహుమతి అజయ్ , తృతీయ బహుమతి రీనా వర్షిణి గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.వి.రమణ మూర్తి, మణి, మాధురి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. డైరెక్టర్ నరుకుళ్ళ సత్యనారాయణ బహుమతి ప్రధానం చేశారు.

## అర్హులైన జర్నలిస్టులు అంటే ఎవరో తేల్చి చెప్పాలి

● హైదరాబాదులోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి
● ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడినను-రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




**సీ కే న్యూస్ :**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇస్తామని చెబుతున్న తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అర్హులైన జర్నలిస్టులు ఎవరో బహిరంగ ప్రకటన ద్వారా తేల్చి చెప్పాలని,తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులను ఏ ప్రాతిపదికన అర్హులుగా గుర్తిస్తారో దాన్ని ఊరించకుండా కుండబద్దలు కొట్టాలని యాదగిరి కోరారు. వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో ఉన్న కొంతమంది జర్నలిస్టులకు జవహర్లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ పేరు మీద ఇంటి స్థలాలు ఇవ్వడం హర్షణీయం అన్నారు.అయితే ఒక హైదరాబాదులో మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఎంతోమంది వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని వారందరికీ ఇంటి స్థలాలు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని యాదగిరి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులు సుమారు 30 వేల మంది వరకు ఉంటారని వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.గతంలో తాము రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఇచ్చిన నివేదికలో పొందుపరిచిన అన్ని డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ విధంగానైతే రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టు కలం కలం గళం గళం కదం కదం కలిపారో అదే విధంగా మాన హక్కులు సాధించు కునేందుకు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు యూనియన్లకు అతీతంగా ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్ రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు సూర్యా పేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి తదితరులు పాల్గొన్నారు

## ఈ.పీ.ఆపరేటర్స్"బి" గ్రేడ్ పదోన్నతుల కై చర్యలు చేపట్టాలి.

● ఏరియా ఎస్ ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసిన ఆపరేటర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 09,**మణుగూరు ఏరియా పీకే ఓసి మరియు మణుగూరు ఓసిలలో పనిచేస్తున్న "సి" గ్రేడ్ ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ సోమవారం సాయంత్రం ఏరియా ఎస్ ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ కి ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయి మణుగూరు సత్తుపల్లి కొత్తగూడెం ఇల్లెందు ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్స్ పదోన్నతుల కు సంబంధించి సెప్టెంబర్ ఒకటి నాటికి "సి" గ్రేడ్ లో మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని "బి" గ్రేడ్ పదోన్నతికి అర్హత సాధించిన ఆపరేటర్లకు సత్వరమే "బి" గ్రేడ్ పదోన్నతుకు సంబంధించి గ్రేడ్ టెస్టులకు తగు చర్యలు చేపట్టాలని మనవి చేసుకుంటున్నామన్నారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు పూనెం సందీప్, గుమ్మడి రాజేష్, మిట్టపల్లి రాజశేఖర్, బోయిన రాజేందర్, భానోత్ శ్రీనివాస్, గండమల్ల నవీన్ కుమార్, వై రాజిరెడ్డి, ఎం దేవేందర్, బోయ రజనీకాంత్, అంగోత్ రామారావు , పాయం అరుణ్, డి పూర్ణచంద్రరావు వెంకట్ రాథోడ్, ముక్రం, వై జనార్ధన్ బోడ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణలో కీలక బాధ్యులు.

● మరో ఉద్యమానికి సేవలాల్ సేన సమాయత్తం : సేవాలాల్ సేన రాష్ట్ర బాధ్యులు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 09,పాల్వంచ గిరిజన సంక్షేమ భవన్ లో సేవాలాల్ సేన 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కీలక నేతలు జెండా ఆవిష్కరణ చేశారు. మొదట మేరమ్మ యాడికి, సేవా లాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా యువసేన అధ్యక్షులు భరత నాయక్, పరమేష్ నాయక్ ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు సపావత్ బాలకృష్ణ చౌహాన్ ( టీటీఎఫ్ ), కేటీపీఎస్ గిరిజన ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి దుర్గా ప్రసాద్ నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోతు శివ నాయక్ లు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ... సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్ నాయకత్వంలో అనేక సమస్యలపై పోరాటాలు చేసి, పట్టుదలతో విజయాలను సాధించుకోవడం జరిగిందన్నారు. జాతిని ఏకతాటిపై తెచ్చి, హక్కులు, చట్టాలను కాపాడుతామని శపథం చేశారు. గిరిజన జాతి మహిళలకు రక్షణ కల్పించడంలో తమ సంఘం ప్రధాన భూమిక పోషిస్తుందని తెలిపారు. భూక్య సంజీవ నాయక్ నేతృత్వంలో 2015 లో ఏర్పడ్డ సేవాలాల్ సేన ఈ దశాబ్ద కాలంలో ఎన్నో విజయాలు సొంతం చేసుకున్నట్లు స్పష్టం చేశారు.

నవంబర్ 9 న సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గూగుల్ చంద్ర నాయక్, రైతు సేన జిల్లా అధ్యక్షుడు పపావత్ రాందాస్ నాయక్, యువసేన జిల్లా అధ్యక్షులు భరత్ నాయక్, మహిళా అధ్యక్షురాలు రుకుమని భాయ్, గంశి బాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల లచ్చు నాయక్, ఉద్యోగ సేన జిల్లా అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్, విష్ణు నాయక్, ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, రాజు నాయక్, విద్యార్థి విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్, విజయ్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు పరమేష్ నాయక్ లు పాల్గొన్నారు.

## యాదాద్రి శివాలయంలో స్పటిక లింగానికి అభిషేకం.

● స్వామివారి నిత్య రాబడి రూ.





యాదాద్రి భువనగిరి జిల్లా ,యాదగిరిగుట్ట, సికే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 9 : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో ఆలయంలో జరిగిన నిత్య పూజలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో నిత్య ఆరాధన పూజల అనంతరం పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హెూమం ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివపార్వతులకు జోడు సేవ ను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహమూర్తి, శ్రీనివాస్ శర్మ,ఆలయ ఇంచార్జ్ కే ఎల్ ఏన్ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి



సికె న్యూస్ మాడుగులపల్లి సెప్టెంబర్ 9:ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం పేద ప్రజలకు వరం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య,మాడ్గులపల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి లు అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం కన్నేకల్ గ్రామంలోని రైతువేదికలోవివిధకారణాలచే
ఇటీవల అనారోగ్యానికి గురై పలు ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొంది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తుచేసుకున్న మాడ్గులపల్లి మండల పరిధిలోని గ్యార కుంటపాలెం,కన్నేకల్, ధర్మపురం,గోపాలపురం, కేశవపురం,మాచనపల్లి, నారాయణపురం,గజలాపురం,పూసలపాడు, అబంగాపురం, గ్రామ పంచాయతీలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి సుమారు 5 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణు గోపాల్ రెడ్డి స్థానిక నాయకులతోకలిసిలబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యని ర్వాహకఅధ్యక్షుడు పుల్లెంల నరసింహ, డిసిసి ఐటీ సెల్ కార్యదర్శి మల్లె లింగారెడ్డి, నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, చేకూరి సత్యనారాయణ,బోడ యాదయ్య,చింతరెడ్డి సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, దాసిరెడ్డి వెంకట్ రెడ్డి, మోహన్, కాటేపల్లి వెంకన్న కొండేటి శంకర్ , ఉప్పుల జీవన్ రెడ్డి, రంజిత్ రెడ్డి,నాగరాజు, వంగాల అనిల్ రెడ్డి, కందూల అంజయ్య, పల్లపు శ్రీరాములు, కటకం చెన్నయ్య, తండు సైదులు, షేక్ ఖాలీల్ , గంటేకంపు రవి, నరేష్, కొత్తపల్లి దిలీప్, అనంతుల వెంకన్న,చలామంద, కటకం పిచ్చయ్యగౌడ్, ఉప్పుల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కాళోజీ నారాయణ గారికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 9:ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారితో,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా నివాళులు అర్పించారు. అసెంబ్లీ లో కాళోజీ. చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష, సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలను స్మరించుకున్నారు.

# సేవాలాల్ సేన10వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సేవాలాల్ సేన జెండా ఆవిష్కరణ



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 09, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు ఏర్పాటుచేసిన ఆవిర్భవ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సెంట్రల్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్చంద్ నాయక్,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్
ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ గార్లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ సేవాలాల్ సేన జండాను ఆవిష్కరించి మాట్లాడారు .తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున సేవాలాల్ సేన సైనికులు ఎడతెరపనీ వర్షాన్ని లెక్కచేయకుండా జెండా ఆవిష్కరణ చేయడం సేవాలాల్ సేన ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సమన్వయ కమిటీ చైర్మన్ టీ ఎస్ టీ టీ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా అపారమైన ఖనిజ సంపద గోదావరి పరివాహక ప్రాంతం బొగ్గు నిక్షేపాలు అన్నీ ఉండి ఇండస్ట్రీస్ బలంగా నిర్మించబడి ఈ రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏజెన్సీ జిల్లా మీద దృష్టి పెట్టకుండా వెనుకబాటు తనానికి కారణం అవుతుంది తెలంగాణలోనే ధర్మల్ రెండ పవర్ స్టేషన్ నాలుగైదు చోట్ల ఇల్లందు కోయగూడెం కొత్తగూడెం మణుగూరు ఏరియాలలో కోల్ బెల్టుబారకల్మజాలపాక భారీ జల కర్మకారము అశ్వాపురం నవభారత్ ఉన్నప్పటికీ భద్రాది జిల్లాకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఈ జిల్లా మీద దృష్టి పెట్టి మెగా మెడికల్ క్యాంప్ పెట్టి క్యాన్సర్ బారిన పడినటువంటి రోగులను గుర్తించి వారికి చికిత్స చేయాలని అదేవిధంగా కోల్ బెల్టు ఏరియాలో సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని కోరారు భద్రాద్రి జిల్లా కళ్ళముందు కనబడుతున్న నీళ్లు ఇక్కడున్నటువంటి రైతులుకి అందకపోవడము దారుణం అన్నారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలోని రైతులకు 20 ఎకరాలకు రైతు భరోసా వర్తింప చేయాలని రెండు లక్షల రుణమాఫీకి కండిషన్స్ అప్లై చేయకుండా ఉద్యోగులకు కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి రెండు లక్షల రుణమాఫీ చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రభుత్వానికి కోరింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సేవలాల్ సేన ప్రతి అంశాన్ని పరిశీలించి పరిష్కరించాలని కోరారు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ సెంట్రల్ కమిటీ చైర్మన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ బంజారా జాతి రాజ్యాధికారం దిశగా ప్రయాణించేంతవరకు నా కొనవుపిరి వరకు పోరాడతారని బంజారా బిడ్డలని ఏకం చేసే పనులనే ఉంటానని జాతి ఐక్యతే నాకు ప్రాణం అని ఇవాళ సేవాలాల్ సైనికులకు దశ నిర్దేశం చేశారు. సేవలాల్ సేన నాయకులు ధర్మజాగరణ సేన రాష్ట్ర ఇంచార్జ్ వాంకుడోత్ హత్తి రామ్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శ్రీను నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ధర్మ జాగరణ సేన ఉపాధ్యక్షులు రాంచందర్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల మంగీలాల్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్ ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ గణేష్ నాయక్ జిల్లా నాయకులు వివిధ మండల అధ్యక్షులు తదితరులుపాల్గొన్నారు

## మార్క్సిస్టు మహెూపాధ్యాయుడు కి విప్లవ జోహార్లు.

48 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎమ్ ఎల్ )ఎన్ డి నివాళీలు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 09, పీడిత ప్రజల రాజ్య స్టాపనే ధేయంగా పోరాడి చైనాలో సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసిన జనచైన నేత చైనా కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ కామ్రేడ్ మావోకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు ఆ పార్టీ టేకులపల్లి మండల కార్య దర్శి కామ్రేడ్ భూక్య. హర్ష్య అన్నారు. కామ్రేడ్ మావో మరణించి 48 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మావో చిత్రపటానికి పూలమాల వేసి టేకులపల్లి మండల కేంద్రంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నోమల భానుచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి హర్ష్య మాట్లాడుతూ వ్యవసాయక దేశమైన చైనాలో విప్లవపార్టీ నాయకత్వంలో ప్రజాయుద్ధపంథా ద్వారా సోషలిస్టు రాజ్యాన్ని 1949 లో కామ్రేడ్ మావో సాధించారని ఆయన వివరించారు. భారతదేశం కన్నా రెండు సంవత్సరాల వెనుక విప్లవాన్ని సాధించినప్పటికీ చైనా నేడు ప్రపంచంలో అగ్రదేశంగా అభి వృద్ధి చెందిన దేశంగా నిలిచింద న్నారు. భారతదేశం వ్యవసాయక దేశం అయినందున అర్థ వలస, అర్థ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించేందుకు కామ్రేడ్ మావో చూపిన ప్రజాయుద్ధ పంథా లో విప్లవోద్యమం సాగుతుందని ఆయన వివరించారు. మావో చూపిన విప్లవబాట వెనకబడిన దేశాలన్నింటికీ ఆదర్శంగా అనుచర నీయంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల భానుచందర్ ,తోటకూరి. సతీష్, వీర్య,బాదవత్ ఈరియా, ధరావత్ బిక్ష,శంకర్,మంచ,బోడ లింబ,శంకర్,భీముడు,రమేష్ తదితరులు పాల్గొన్నా రు.

## ముమ్మరంగా ఎస్ టీ యు సభ్యత్వాలు



చేగుంట సెప్టెంబర్ 10 (సీ కే న్యూస్ ) మెదక్ జిల్లా చెగుంట మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఎస్ టీ యు సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజ్ గోపాల్,పోచయ్యలు సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం బకాయి పడ్డ నాలుగు డి.ఏ లు సత్వరమే ప్రకటించి 317 జి.ఓ బద్యులకు న్యాయం చేయాలని డీమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనోహర్ రావు. పెంటా గౌడ్, పాండు,వారాల నర్సింలు, జగన్ లాల్,చిట్టబోయిన సత్యనారయణ, సమీయొద్దీన్,తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు 50 కేజీల.బియ్యం అందజేసిన పరంజ్యోతి



చేగుంట సెప్టెంబర్ 10 (సీ కే న్యూస్ )చేగుంట. మండల పట్టణ కేంద్రంలో మాట ఇచ్చిన ప్రకారం ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబాలకు చెరి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. చేగుంట గ్రామానికి చెందిన భయ్యా సత్యనారాయణ మరియు మ్యాథరి రామచంద్రము మరణించిన రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000 రూపాయల చొప్పున అందజేసిన పరంజ్యోతి మాట ఇచ్చిన ప్రకారం దశదినకర్మ కోసం 50 కిలోల చొప్పున బియ్యం నేడు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు శివరాజ్ సోమ వెంకటి సిద్ధిరాములు వంజరి రవి కర్రి రఘుపతి ఎర్ర యాదగిరి కట్ట శ్రీను తలారి నల్ల పోచయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 9 : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం కుటుంబ సమేతంగా దర్శించు కొని తన మనుమడికి అన్న ప్రాసన చేయించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనంతరం స్వామి వారికి ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఆలయ అధికారాలు వారికి ఆ శీర్వచనం ఇచ్చి తర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ఆఫ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దాం

భావితరాలకు బాసటగా నిలుద్దాం

ఎంపోరియం .సతీష్



చేగుంట సెప్టెంబర్ 10 (సి కె న్యూస్ )లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ఈరోజు దాసోజు వీర బ్రహ్మంగారి మరియు చెంబుని శ్రీనివాస్ గారి సహకారంతో ఈరోజు మట్టి వినాయక విగ్రహాలను స్వతగా తయారుచేసి పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క మట్టి వినాయక విగ్రహాల పంపిణీ గత కొన్ని సంవత్సరాలుగా చేగుంట లైన్స్ క్లబ్ తరఫున పంపిణీ చేయడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో సెక్రెటరీ రజనకు రామచంద్రం ట్రెజరర్ న్యాలపల్లి సతీష్ డిస్టిక్ చైర్మన్ లింగమూర్తి ఆకుల సుఖేందర్ గారు ఫాస్ట్ ప్రెసిడెంట్ దాసోజు వీరబ్రహ్మం గారు, గార్డ్స్ మనోహర్ గారు సభ్యులు శంభుని శ్రీనివాస్ గారు పులబోయిన నాగరాజు గారు పాల్గొనడం జరిగింది

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం..చేగుంట. జిల్లా పరిషత్ స్కూల్లో



చేగుంట సెప్టెంబర్ 10 (సీ కె.న్యూస్ ) చేగుంట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా కాళోజి జయంతి ఉత్సవము జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల నోడల్ ఆఫీసర్, నీరజ మాట్లాడుతూ, కాళోజి 9.9.1914 లో బీజాపూర్ జిల్లా, రట్టహళ్లి అనే గ్రామంలో జన్మించాడని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడని, రజాకర్లను ఎదిరించి జైలు జీవితం గడిపాడని, మన యాస మన భాషకు దిక్సూచని, పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది, అన్యాయాన్ని ఎదిరించినవాడు నాకు ఆరాధ్యుడని, అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదల్లకు కదలికని, అనే సూక్తుల ద్వారా తెలంగాణ జాతిని చైతన్య పరిచిన దీశాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సురేందర్ రఘుపతి,చల్ల లక్ష్మణ్, రావుల వెంకటేష్,రాధా, సరస్వతి, భవాని, శ్రీ వాణి, రమా రమాదేవి, ఉమాదేవి,శారద, ఉమామహేశ్వరి, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు



- ప్రతిపక్షాలు వరదల పై బురద రాజకీయాలను మానుకోవాలి
- హైడ్రా పెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి
- మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- నాయుడుపేట, జలగంనగర్ వరద బాధితులకు

**నిత్యావసరాల పంపిణీ**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్ :** మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని, వరదల పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, జలగం నగర్ లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, మాజీ సర్పంచ్ లు బండి జగదీశ్, మద్ది వీరా రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, సురేష్ నాయక్, మెండె వెంకటేశ్ యాదవ్, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, బానోతు హరి, వెంకట నారాయణ, రానేరు మురళీ, కరాటే వేణు, బానోతు సాయి, గుగులోతు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధుల సమావేశం

**సమావేశంలో పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**





**సి కే న్యూస్ : సెప్టెంబర్ 9** :ఈ రోజు ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా మరియు సభ్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ ఆహ్వానం మేరకు పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ సమావేశంలో స్థానిక సంస్థల సభ్యుల సలహాలు సూచనలు కోరారు.

# సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 09,** అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రి లో వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలకు సిఎమ్ఆర్ఎఫ్ చేయూతనిస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సోమవారం మండలంలో 68 మందికి మంజూరు అయినా రూ 17.44 లక్షల సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవా నాయక్, కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్, మంగీలాల్, పోశాలు, గణేష్, శంకర్ నాయక్, ధర్మయ్య గౌడ్,సంజయ్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని తదితరులు పాల్గొన్నారు

# లోకేష్ కు 10 లక్షలు చెక్కును అందజేస్తున్న డాక్టర్లు,,,

**వరద బాధితులకు సహాయము 10 లక్షలు చెక్కును మంత్రి లోకేష్ కు... కాటూరు ఆసుపత్రి డాక్టర్లు,,,**

**విజయవాడ సికె న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తన ముందు సేవా కార్యక్రమంలో పాల్గొనాలని వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని, తాము కూడా ప్రభుత్వానికి బాధితులకు అండగా ఉండాలని కాటూరి హాస్పటల్ వైద్యులు తన వంతు సహకారం 10 లక్షల రూపాయలను చెక్కును రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కు అందజేశామని కాటూరి హాస్పటల్ డీన్ డాక్టర్ కె ఎస్ వరప్రసాద్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ చల్లా మోహన్ రావు లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తు పరిస్థితులు అనంతరం వాటిల్లే అనారోగ్య సమస్యలను తన వంతు బాధ్యతగా 50 మంది కాటూరి హాస్పటల్ వైద్యులు తమ సేవలను అందిస్తున్నట్టు వారు తెలిపారు తాము ఒకరోజు వేతనమును పదిలక్షల రూపాయలను వరద బాధితులకు విరాళంగా ఇచ్చినట్టు డాక్టర్ వరప్రసాద్ తెలిపారు వైద్య బృందాన్ని తమ సేవలను కొనసాగించాలని మంత్రి వర్యులు కొనియాడారని డాక్టర్



మోహన్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో వారికి సహాయ సహకారాలు అందించిన తెలుగుదేశం పార్టీ రిసెప్షన్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష , డాక్టర్ జాకీర్ హుస్సేన్ డాక్టర్ శ్రీ విద్య ,డాక్టర్ ఫణి నారా, డాక్టర్ కీర్తినా. డాక్టర్ మెనీషా. డాక్టర్ నీరత్. డాక్టర్ శిల్ప డాక్టర్ అంజయ్య డాక్టర్ వెంకటేశ్వరరావు డాక్టర్ వరప్రసాద్ డాక్టర్ సురేష్ కుమార్ డాక్టర్ వెంకట్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ లావణ్య డాక్టర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# 11 న జిల్లాకు కేంద్రబృందం



**కృష్ణాజిల్లా, మచిలీపట్నం, సికె న్యూస్ ప్రతినిధి :** ఈనెల 11వ తేదీన కేంద్ర బృందం జిల్లాకు వస్తున్న దృష్ట్యా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కేంద్ర బృందం పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన కేంద్ర అంతర మంత్రిత్వ కమిటీ బృందం జిల్లాలో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి దెబ్బతిన్న వివిధ రకాల పంటలు, ఆక్వా కల్చర్, రహదారులు, వంతెనలు పరిశీలిస్తుందన్నారు. ఇందుకోసం బృందం పర్యటించేందుకు రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. దెబ్బతిన్న పంటలు, రహదారులు, వంతెనలకు సంబంధించి వివరించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ఓ కె చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి జి శ్రీదేవి,జిల్లా పశుసంవర్ధక మత్స్యశాఖ అధికారులు శ్రీనివాసరావు చంద్రశేఖర్, ఏపీఎంఐపీ పిడి జి విజయలక్ష్మి, డిఐసి జీఎం వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శివప్రసాద్, సిపిఓ గణేష్, వ్యవసాయ శాఖ డిడి మనోహర్ ఎడి మణిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పొంగుతున్న వాగులు వద్ద పోలీసులు



**గొలుగొండ,సికె న్యూస్ ప్రతినిధి** వాయుగుండం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మండల వాసులకు ఇటువంటి ప్రమాదాలు సంభవించకుండా వాగుల వద్ద గొలుగొండ పోలీసులు పట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు దీనిలో భాగంగానే మండలంలో పాత మల్లంపేట వెళ్లే రహదారిలో ఉన్న వాగు వద్ద ప్రయాణికులు ఎవరు వాగులో దిగకుండా గొలుగొండ ఎస్సై పి. రామారావు, తమ సిబ్బందితో గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు నేపథ్యంలో ఉప్పొంగి మమ్మీ, జప్రవహించే వాగుల్లో సాహసించి దిగడం చేయరాదని ఆయన అన్నారు. అదేవిధంగా వ్యవసాయ రైతులు కూడా తమ పంట పొలాలకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# శబరి పరివాహక ప్రాంతాలలో పర్యటించిన తాసిల్దార్



**వి ఆర్ పురం సికె న్యూస్ ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శబరి గోదావరి పరివాహ ప్రాంతాలైన చింతరేవుపల్లి, ప్రత్తిపాక, రామవరం, గ్రామాలలో తాసిల్దార్ సుబ్బారావు సోమవారం పర్యటించి అనంతరం వారితో మాట్లాడుతూ శబరి వరద పరిస్థితులను గ్రామస్తులకు వివరించారు, రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని శబరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనని వాగులు పొంగి ప్రవహిస్తున్నందున ఎవరు చేపల వేటకు వెళ్లి ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్త వహించవలనని గ్రామస్తులకు తెలియజేశారు, భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టము జరగకుండా జాగ్రత్త తీసుకోవాల్సిందిగా గ్రామస్తులను తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనంలోకి గురుకుల విద్యార్థులు తరలింపు

**ప్రిన్సిపాల్ ఎం. కోటేశ్వరరావు**



**గొలుగొండ, సికె న్యూస్ ప్రతినిధి** మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఉండే డార్మెటరీ భవనం అసౌకర్యంగా ఉండడంతో విద్యార్థులు సౌకర్యార్థం అందరిని పాఠశాల భవనానికి తరలించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎం. కోటేశ్వరరావు, సోమవారం ప్రకటనలో తెలిపారు. తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో గురుకుల పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడంతో ఈ విధంగా పాఠశాల భవనం లోకి తరలించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతి 30 నిమిషాలకు వాతావరణాన్ని వర్షం తీవ్రతను అంచనా వేసుకుంటూ విద్యార్థులకు తోడుగా రాత్రంతా వారి వద్ద పహారా కాయడం జరిగిందని ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, ఈ సందర్భంగా తెలియజేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## బొప్పాయి విత్తనాలతో 5 రకాల ఆరోగ్య ప్రయోజనాలివే..

బొప్పాయి పండులోని విత్తనాలను చాలా మంది పడేస్తుంటారు. అయితే దీటిలో చాలా పోషకాలు ఉంటాయి. బొప్పాయి విత్తనాలు తినేందుకు కాస్త వగరుగా ఉన్నా ఆరోగ్యానికి వేమలు చేస్తాయి. బొప్పాయి గింజలు తినడం వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

బొప్పాయి గింజలను నేరుగా కాకున్నా సలాడ్లు, స్మూతీల్లో వేసుకొని తీసుకోవచ్చు. లేకపోతే ఈ గింజలను ఎండపెట్టి ఆ తర్వాత పొడి చేరసుకొని సలాడ్లు, ఫుడ్ లో చల్లుకొని తినొచ్చు.

బొప్పాయి విత్తనాల్లో డైయటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియలను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గేందుకు ఈ విత్తనాలు ఉపకరిస్తాయి. బొప్పాయి గింజల్లో విటమిన్ సీ మెండుగా ఉంటుంది. దీంతో ఇవి తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి మెరుగవుతుంది. బొప్పాయి విత్తనాల్లో ఉండే కార్పైన్, ఫైబర్.. పేగుల కదలికలను నియంత్రిస్తాయి. దీని ద్వారా మలబద్ధకం తగ్గేందుకు ఉపకరిస్తాయి. జీర్ణక్రియకు మేలు చేస్తాయి. బొప్పాయి విత్తనాల్లో ఉండే కెరోటిన్.. ఈస్ట్రోజెన్ సమతుల్యంగా ఉండేందుకు సహకరిస్తుంది. దీని వల్ల మహిళల నెలసరి సమయంలో నొప్పి తగ్గేందుకు ఈ విత్తనాలు తోడ్పడతాయి.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

### కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు

వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40-50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.



**బవెల్ కేన్సర్**

దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా పలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# ఎల్లో చీరలో 'మొదటి సినిమా' హీరోయిన్

2005 సంవత్సరంలో నవదీప్ హీరోగా నటించిన 'మొదటి సినిమా' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పూనమ్ బజ్వా. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్ ను కమిట్ అవ్వడం వల్ల వరుసగా డిజాస్టర్స్ పడ్డాయి. దాంతో మెల్ల మెల్లగా ఈ అమ్మడి కెరీర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు టాలీవుడ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గిన వెంటనే కన్నడం, తమిళం మరియు మలయాళం సినిమాల వైపు చూసింది. అదృష్టం కొద్ది టాలీవుడ్ లో దక్కని హిట్స్ మరియు కమర్షియల్ పాత్రలు ఇతర భాషల్లో దక్కాయి. దాంతో వరుసగా అక్కడ సినిమాలు చేసింది. అప్పుడప్పుడు తెలుగు లో కూడా మెరిసింది కానీ ఎప్పటి మాదిరిగానే టాలీవుడ్ ప్రేక్షకులు ఈమె ను తిరస్కరిస్తూ వచ్చారు. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వార్తల్లో నిలిచింది.

ఈసారి ఎల్లో చీర కట్టు తో నడుము అందం చూపిస్తూ, చీరలో ఇంతకు మించి అందంగా ఎవరు ఉండరేమో అన్నంత అందంగా పూనమ్ బజ్వా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తెలుగు లో ఇంతటి అందానికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదు అంటూ కొందరు తెలుగు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే కొందరు మాత్రం తెలుగు లో కంటే ఇతర భాషల్లో ఈమె ఎక్కువ ఆఫర్లు తెచ్చుకోవడం సంతోషం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు.పంజాబీ ముద్దుగుమ్మ అయిన పూనమ్ బజ్వా 2005 లో మిస్ పూణే కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ కి ఒక ర్యాంప్ షో కోసం వచ్చిన సమయంలో మొదటి సినిమా ఛాన్స్ దక్కిందట. 12వ తరగతి చదువుతున్న సమయంలోనే పూనమ్ బజ్వా కి హీరోయిన్ గా ఛాన్స్ వచ్చిందట. కాలేజ్ కి ఐదు నెలల సమయం ఉండటంతో ఆ గ్యాప్ లో సినిమాను అంగీకరించి పూర్తి చేసిందట. సినిమాల్లో నటిస్తూ కూడా పుణెలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీలో ఇంగ్లిష్ లిటరేచర్ లో డిగ్రీని పూర్తి చేసింది. ప్రస్తుతం నటనపై పూర్తి దృష్టి పెట్టింది.





తాజా స్నాప్‌లలో వాణి కపూర్ సొగసైన గ్రేస్



ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది

# సిద్ధు జాక్.. ఫుల్ జోష్ లో..



టాలీవుడ్ యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఎల్బీడబ్ల్యూ, దాగుడుమూత దండాకోర్, గుంటూరు టాకీస్, కృష్ణ అండ్ హిజ్ లీల వంటి పలు సినిమాలు చేసిన సిద్ధు.. అనుకున్న స్థాయిలో గుర్తింపు సంపాదించుకోలేకపోయారు. కానీ డీజే టిల్లు మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చారు. స్టార్ బాయ్ గా మారి స్పెషల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. తన యాక్టింగ్ అండ్ డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నారు. . డీజే టిల్లుకు మించిన విజయం సాధించారు. సినీ ప్రియులను కూడా అంతే రీతిలో అలరించారు. టిల్లు స్క్వేర్ మంచి హిట్ కావడంతో టిల్లు క్యూబ్ ను అనౌన్స్ చేశారు. అందుకు సంబంధించిన వర్క్ కూడా స్టార్ట్ చేశారు. ప్రస్తుతం జాక్– కొంచెం క్రాక్ మూవీ చేస్తున్నారు. ఆ సినిమాకు ప్రముఖ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - విజయ్ %+ూాూ%.. ఎందుకలా చేశారు అసలు? సిద్ధుకు జోడీగా బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తుండగా.. %ూ౦జజ% బ్యానర్‌పై %దీఝాచీ% ప్రసాద్, బాపినీడు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న జాక్ మూవీ మేకర్స్.. తాజాగా స్పెషల్ అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ కు సంబంధించిన విషయాలను షేర్ చేసుకున్నారు. హైదరాబాద్ లో ప్రజెంట్ షూటింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. ఆ తర్వాత నేపాల్ కు వెళ్లనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి నేపాల్ లో స్టార్ట్ కానున్న కొత్త షెడ్యూల్ తో 80 శాతం షూటింగ్ పూర్తి కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతున్న షెడ్యూల్ లో సిద్ధు జొన్నలగడ్డ, ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ, వైష్ణవి చైతన్యపై ముఖ్య సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు చెప్పారు. సంగీత దర్శకుడు అచ్చు రాజమణి మ్యూజికల్ వర్క్ ను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఝు౦% - ఆలస్యంలో మోక్షజ్ఞ రికార్డ్.. వర్మకు పెద్ద ఛాలెంజే! అయితే సిద్ధు, భాస్కర్ కాంబోలో మూవీ అనౌన్స్మెంట్ వచ్చినప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొత్త జానర్ లో తెరకెక్కుతున్న జాక్ మూవీ మంచి ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఆడియన్స్ కు క్రేజీ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నట్లు సమాచారం. మరి జాక్ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.